# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు మొదలైతయి..



మల్హర్ : తెలంగాణ రాక ముందు కాంగ్రెస్ పాలన చూశాం. కరెంటు ఎప్పుడచ్చేదో తెల్వని పరిస్థితి ఉండె. కరెంటు లేక పంటపొలాలు ఎండిపోయేవి. అప్పుల పాలయ్యేటోళ్లం. తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ సారు రైతన్నల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిండు. 24 గంటల కరెంటిచ్చి దేవుడిలా ఆదుకుంటున్నడు. రైతుబంధు, రైతుబీమా, పంటరుణమాఫీ, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తూ భరోసా నింపుతున్నడు. పల్లెల్లో పాడుబడ్డ చెరువులను బాగు చేపించిండు. ఎవుసానికి నీరందించేలా మస్తు కష్టపడ్డడు. పంటకు సరిపడా కరెంటు, సాగునీరందడంతో ఈ తొమ్మిదేళ్లూ ఎలాంటి ఇబ్బందులు పడలేదు. పండించిన పంట కూడా గ్రామాల్లోనే కల్లాల మీదనే కొనుగోలు చేస్తున్నడు. కాంగ్రెస్కు ఓటేస్తే రైతుల బతుకులు ఆగమైతయి. కరెంటు కష్టాలు మొదలైతయి. ఈ తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులు హాయిగా ఉన్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెబుతున్నడు. 10 హెచ్‌పీ మోటర్లు కొనాలంటే రూ. లక్షకు పైగా ఖర్చయితది. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి చాన్స్ ఇస్తే ఉన్న కరెంటు పోతది. కేసీఆర్ సార్ ఉంటేనే రైతులకు న్యాయం జరుగుతది. రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే అండగా నిలబడతాం. మూడోసారి గెలిపించుకుంటాం.

*–మల్క సతీశ్ కుమార్, తాడిచర్ల, మల్హర్*

## కాంగ్రెస్ వస్తే రైతుల బతుకులు ఆగమే



కృష్ణకాలనీ, నవంబర్ 24: వ్యవసాయంపై కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేకుండా మాట్లాడుతున్నరు. వారి పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తదో తెల్వక పోయేది. దీంతో మోటర్ దగ్గర రాత్రింబవళ్లు పడిగాపులు కాసేటోళ్లం. కాంగ్రెస్ సర్కారు సరిగా కరెంట్ ఇవ్వకపోవడంతో నాణ్యమైన, అధిక పంటలను పండించెటోళ్లం కాదు. పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఏటేటా పెరిగేది. ఏం చేయలేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునేటోళ్లు. ఇప్పుడు కేసీఆర్ 24 గంటల కరెంట్ మంచిగ ఇత్తాండు. తొమ్మిదేళ్లుగా రైతులు నాణ్యమైన పంటలు పండించుకుంట సంతోషంగా ఉంటున్నరు. కాంగ్రెసోళ్లు ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తామంటున్నరు. అదీకాక 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని అంటున్నరు. అలా అనడానికైనా కాంగ్రెస్ నాయకులకు బుద్ధి ఉండాలి. వారు అధికారంలోకి వస్తే మా బతుకులు ఆగమైతయ్. అందరి సంక్షేమాన్ని చూస్తున్న బీఆర్ఎస్‌కే ఓటు వేసి, కేసీఆర్‌ను సీఎంను చేసుకుంటం.

*– బిల్లా భూసిరెడ్డి, రైతు, కాశీంపల్లి, జయశంకర్ భూపాలపల్లి*

## రాత్రి పూట కావలి పండుడు తప్పింది



ములుగు రూరల్ : ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంట్ బాగుంది. గతంలో రైతులు చేన్ల పొంటి రాత్రి పూట పోయి నీళ్లు పారించేందుకు గోస పడేవారు. 3 గంటల కరెంట్ అంటే ఎందుకది. 10 హెచ్‌పీ మోటర్లు పెడితే బోర్లలో, బావుల్లో నీళ్లుంటయా. ప్రస్తుతం రైతులు రంది లేని వ్యవసాయం చేస్తున్నరు. కేసీఆర్ రైతులకు రైతుబంధు పైసలు పంటసాగు సమయంలో అదునుకు అకౌంట్లలో ఏత్తున్నడు. కరెంట్‌కు మీటర్లు లేవు. 24 గంటల కరెంట్ ఇవ్వడం వల్ల రైతులు వారి తీరికున్నప్పుడు పొలాలకు నీళ్లు పారిస్తుర్నరు. కరెంటే లేకుంటే పంటలు పండవు. 3 గంటల కరెంట్ ముచ్చటే వద్దు.

*– మేకల రమేష్, రైతు, జంగాలపల్లి, ములుగు మండలం*



## పైసా ఖర్చులేదు.. క్షణాల్లోనే పని..: *లింగంపెల్లి రాజేశ్వర్‌రావు, రేగొండ, జయశంకర్ జిల్లా*

రేగొండ : సర్కారు కొత్తగా పెట్టిన ధరణితో పైసా ఖర్చు లేకుండ, ఒక క్షణంలో పని అయిపోతాంది. కేసీఆర్ సారు రైతు ఇబ్బందులు తెలుసుకొని దళారులు, లంచగొండుల నుంచి రైతులను కాపాడడానికి ధరణి తీసుకురావడం వల్ల మా కష్టాలు తీరినయ్. గిప్పుడు కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తాం, మళ్లీ పట్వారి, పటేల్ వ్యవస్థ తెస్తం అనడంతో పాత రోజులు గుర్తొస్తున్నయ్. గతంలో భూములు పట్టాలు కావాలన్నా, కొడుకులు,బిడ్డలకు జాగలు పంచి ఇచ్చిన, అవసరాల కోసం భూములు అమ్మినా, కొన్నా పట్టా చేసుకోవడానికి నెలలు తరబడి పట్వారి, గిర్దావర్ సుట్టూ పైసలు ఇచ్చి చెప్పులరిగేలా తిరిగేటోళ్లం. ఆఫీసుల వద్ద పడిగాపులు గాసెటోళ్లం. ఒకరి భూమి మరొకరికి పట్టా చేసెటోళ్లు. ఇదేంది సార్ అంటే ఏమో మాకేం తెలుసు, ఎక్కడైనా చెప్పుకోపో అంటూ చీదరించుకునేటోళ్లు. కాని ఇప్పుడు ఆ గోస లేదు. అమ్మినా, కొన్నా, కొడుకులు, బిడ్డలకు పంచి ఇచ్చినా వెంటనే ధరణిలో పేర్లు ఎక్కుతున్నయి, దళారుల మోసం లేదు. పైసా ఖర్చు లేదు. రోజుల తరబడి తిరిగేది లేదు. క్షణంలో పనై దస్తావేజులు చేతికొస్తున్నయ్. గా రేంవత్‌రెడ్డి సార్ మాట్లాడుతుంటె మాకు చాలా బాధ అనిపిస్తున్నది. ఏంది మళ్లీ మాకు గీ బాధలు. మా బతుకులు ఇంతేనా? అని రైతులంతా కేసిఆర్ సార్‌కు మద్దతుగా ఉంటామని తీర్మానాలు చేసుకుంటున్నం.



## మడి తడవాలంటె పడిగాపులే..

వెంకటాపూర్ : మూడు గంటల కరెంట్‌తో పంటలు పండించలేం. కాంగ్రెస్ హయాంల మడి తడవడానికి పడిగాపులు కాసేటోళ్లం. రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్‌తోటి మూడెకరాలు పారుతదని అంటున్నడు. అసలు ఆయనకు ఎవుసం మీద అవగాహన ఉందా? రైతులు 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లను వాడుతరు. కొంతమంది పెద్ద రైతులు 7 హెచ్‌పీ వాడుతున్నరు. కానీ 10 హెచ్‌పీ మోటర్లను రైతులు వాడాలంటే కరెంట్ ట్రాన్స్‌పార్మర్లను మార్చవలసి ఉంటుంది. 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లకే బోలెడు డబ్బులు అయితానయ్. 10 హెచ్‌పీ మోటర్లను సన్న, చిన్నకారు రైతులు కొనాలంటే ఆర్థిక ఇబ్బందులు తప్పవు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడొస్తదో, ఎప్పుడు పోతదో తెల్వక రాత్రిబంవళ్లు ఎదురు చూసెటోళ్లం. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ రైతుల కష్టాలు తెలుసు కనుక 24 గంటల విద్యుత్ ఇవ్వడంతోటి పగటిపూటనే పంటలకు నీరు పెట్టుకుంటున్నం. పొరపాటున కాంగ్రెస్ వస్తే 3 గంటల కరెంట్ ఎప్పుడు ఇస్తరో అని ఎదురుచూడాలె. అంతేకాకుండా 24 గంటల కరెంట్‌తో రెండు పంటలు పండించుకుంటున్నం. 3 గంటలిస్తె యాసంగి పంటలు పండించలేం. అందుకే మరో సారి కేసీఆరే సీఎం కావాలె.

*– కోల శ్రీనివాస్, రైతు, పాలంపేట, వెంకటాపూర్*

## దళారుల రాజ్యమైతది

కాటారం : ధరణి పోతే దళారుల రాజ్యమైతది. ఇప్పుడున్న ధరణితో మా భూములు భద్రంగ ఉంటున్నయ్. రైతు స్వయంగా ఆఫీసుకు అచ్చి వేలి ముద్ర పెడితెనే ఇంకొకరి పేరు మీదకు మార్తది. అంతే తప్ప ఇంకొకరు తమ పేర్ల మీదకు మార్చుకునే వీలు లేదు. అట్లనే రిజిస్ట్రేషన్ గూడ 15 నిమిషాల్లో అయిపోతాంది. ఏ దళారి వద్దకు పోవాల్సిన పని లేదు. కాంగ్రెస్ అంటున్నట్టు భూమాత పోర్టల్ తెస్తే మళ్ల పాత రోజులే ఇగ. అన్ని ఆఫీసుల కాడ దళారులె ఉంటరు. కౌలుదారు, హక్కుదారుల మధ్య చిచ్చు పెడ్తరు. కొట్లాటలు, హత్యలు తప్పవు. గా పాత కాలం పద్ధతిలో ఒకరి పేరు మీదున్న భూమిని మరొకరు తన పేరు మీదకు చేయించుకున్న సంఘటనలు ఎన్ని చూడలేదు. ఇప్పుడు మళ్ల ఆ రోజులు తెత్తామంటున్న కాంగ్రెస్ అద్దు.

*–డోలి కిష్టయ్య, రైతు , మద్దులపల్లి, కాటారం*





## బీఆర్ఎస్ పాలనలో కరెంట్‌తో ఇబ్బందులు లేవు

వాజేడు : గతంలో కరెంట్ సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడేటోళ్లం. ఇప్పుడు 24 గంటల కరెంట్ మంచిగ వస్తుంది. రాత్రుళ్లు పొలంకాడికి పోవుడు బంద్దైంది. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంటిత్తమంటే దేనికి సరిపోతది. ఒక్క దొయ్య కూడా పారదు. ఇప్పటి లెక్కనే 24 గంటల కరెంట్ ఉండాలె.

*– మడకం భవానీ శంకర్, రైతు, మొరుమురుకాలనీ, వాజేడు మండలం*




## మూడు గంటల కరెంట్‌తో బాగుపడ్డట్టే..

కాళేశ్వరం : మూడు గంటల కరెంట్ అంటే రైతులు బాగుపడ్డట్టే. అట్లా కరెంట్ ఇస్తే ఒక్కమడి కూడా తడవదు. గతంలో కాంగ్రెసోళ్లు అట్లానే ఇస్తే ఎండకాలంలో ఒక్క మడి కూడా తడిసేది కాదు. సలికాలం వస్తే గజగజ వణుక్కుంటూ బావులు, బోర్ల కాడ మంటలు పెట్టుకొని పడుకునేది. అబ్బో అప్పుడు ఎన్నో కట్టాలు పడ్డం. కేసీఆర్ ప్రభుత్వం వచ్చినంక 24 గంటలు మం చి కరెంట్ ఇవ్వడంతో ఎన్కటిలెక్క ఇబ్బందులు లేవు. మూడు గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లు అంటున్న కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు. కష్టసుఖాల్లో మన ఇంటి మనిషి లెక్క తోడు ఉంటున్న కేసీఆర్‌కే మద్దతు ఇవ్వాలె.

*– కొట్టె రవీందర్, మద్దులపల్లి, కాళేశ్వరం*




## ఏనాడూ కంటి నిండ నిద్రపోలే..

భూపాలపల్లి రూరల్ : తెలంగాణ ప్రభుత్వంలోనే సంతోషంగా ఉన్నం. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఏనాడూ కంటి నిండ నిద్ర పోలేదు. కరెంట్ కోసం రాత్రంతా జాగారం చేసేటోళ్లం. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే బాధలు తీరినయ్. 24 గంటలు ఫ్రీ కరెంట్ ఇస్తున్నారు. ఎప్పుడంటే అప్పుడు పోయి నీళ్లు పెట్టుకుంటున్నం. ఇప్పుడు కాంగ్రెసోళ్లు సాగుకు 24 గంటలు ఎందుకు మూడు గంటలు చాలని అంటున్నరు. ఎట్ల సరిపోతది. మూడు గంటల కరెంట్‌తో పొలంలోని మొదటి మడి కూడా పారదు. ఇంకా 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని చెప్తున్నరు. అంత పెద్ద మోటరు కొనాలంటే మా వద్ద డబ్బులు ఉండొద్దా. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ పాత కథే అవుతది. కాంగ్రెసోళ్లకు వ్యవసాయం గురించి ఏం తెలువదని అర్థమైంది. మాకు 3 గంటల కరెంట్ వద్దు 24 గంటల కరెంటే కావాలి.

*–గంట సదానందం, గురిజగడ్డ, భూపాలపల్లి*


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**FLATS FOR SALE**



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832

NTW-321472

**WANTED**




★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565